




RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్ వార్తా పత్రిక



విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతీ యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం

న్యూస్ వార్ దిన పత్రిక

నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో వార్తా సేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.

94409 91979



నల్లగొండ | epaper.news war.com | ఆదివారం 16 ఆగస్టు 2026 | సంపుటి :16 సంచిక :128 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00




## ఒక గంట సమయం ఇవ్వండి..

- యువతను కోరిన మోదీ
- నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించాం
- 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు
- తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు
- మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలి
- గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు
- దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచిగా ఉంటాయి.
- విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్

2లో

## తెలంగాణలో సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

- 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోంది
- తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం
- వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించాం
- రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుంది
- రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు
- రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు
- ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు
- కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2లో

సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు.






### అవినీతిని అస్సలు ఉపేక్షించవద్దని సీఎం విజయ్ పిలుపు

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చెన్నైలోని చరిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్ ప్రాంగణంలో నిర్వహించిన తన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు.

2




### అరుణాచల్‌ప్రదేశ్‌లో వరద బీభత్సం.. నలుగురి మృతి, ఆర్మీ సిబ్బంది గల్లంతు.

## ప్రజల అవసరాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం



2

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



## అలా ఉండుంటే.. పీవోకే ప్రజలు జమ్మూ కశ్మీర్‌లో విలీనం కోరుకునేవారు: ఒమర్ అబ్దుల్లా

వార్త 2లో

## నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి



2

రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈరోజు(శనివారం) అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు.



2

## చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును నిర్మించగలరు: కవిత

చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

## దేశంలో మరే రాష్ట్రంలో సన్న బియ్యం ఇవ్వడం లేదు: ఉత్తమ్

హైదరాబాద్: తెలంగాణ చరిత్రలో ఈ రోజు ప్రత్యేకమైనదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం ప్రారంభించామని, 3.42 కోట్ల మందికి కోటి 6 లక్షల రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సంగారెడ్డి అంబేడ్కర్ స్టేడియంలో బహిరంగ సభకు సిఎం, మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. గత ప్రభుత్వం పదేళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని, బిఆర్ఎస్ హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని ఉత్తమ్ విమర్శించారు. దొడ్డు బియ్యాన్ని తినలేక కిలో 10 రూ.కి అమ్ముకునేవారని ఎద్దేవా చేశారు.



# తెలంగాణలో సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

# ఒక గంట సమయం ఇవ్వండి..

యువతను కోరిన మోదీ

నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించాం

'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు

తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు

మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలి

గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు

దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి.

విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

ఆగస్టు 15: 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ... 'దిమాగీ నక్సల్స్' పై సంచలన వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో ఆయుధాలు పట్టిన నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించామని, సాయుధ నక్సల్స్





కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారని ప్రధాని అన్నారు.'దిమాగీ నక్సల్స్' ఒక అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని, సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారని ప్రధాని మోదీ తెలిపారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని మోదీ సూచించారు. 3,500 మందికి పైగా భద్రతా సిబ్బంది నక్సలిజం పోరాటంలో అమరులయ్యారని, ఇది యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయిన వారికంటే ఎక్కువని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యువత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు. 'నేను అందరినీ ఒక సాయం చేయాలని అడుగుతున్నాను. జనగణన విషయంలో ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో మీరు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం' అని మోదీ పేర్కొన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువతకు తీపి కబురు చెప్పారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. గడిచిన కొన్నేళ్లలో దేశంలో 650కి పైగా కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతీయ విద్యా విధానం ద్వారా విదేశీ విశ్వవిద్యాలయాలు కూడా భారత్‌లోకి వస్తున్నాయని, మన యువత స్వదేశంలోనే విదేశీ డిగ్రీలు పొందే అవకాశం లభించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోంది

తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నాం

వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించాం

రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుంది

రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు

రైతు సంక్షేమం కోసం

రూ.లక్షా 70వేల కోట్లు

ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు

కృష్ణా-గోదావరి జలాల్లో

రాజీపడే ప్రసక్తే లేదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు



నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు.దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ౧ఉూజని ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజల అవసరాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

ఖమ్మం: న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులకు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును నిర్మించగలరు: కవిత

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన అఘాయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు.బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచనా విధానాన్నే ఇప్పటికీ అమలు చేస్తున్నారని కవిత విమర్శించారు. ఇంగ్లీష్ మాట్లాడిన వాళ్లే గొప్ప అన్నట్లుగా చూస్తున్నారని.. తెలుగు భాష మాట్లాడితే తక్కువ చేసి చూస్తున్నారని మండిపడ్డారు. 'తెల్ల తోలు గొప్ప, నల్ల తోలు కాదన్నట్లుగా ప్రచారం చేసి మనలో మనల్ని శత్రువులను చేశారు' అని అన్నారు. ఆనాటి బ్రిటీష్ వాళ్ల పరిపాలన, ఆలోచనా విధానాన్ని వీడాలని కవిత పేర్కొన్నారు.

## అవినీతిని అస్సలు ఉపేక్షించవద్దని సీఎం విజయ్ పిలుపు

చెన్నై, న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ చెన్నైలోని చరిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్ ప్రాంగణంలో నిర్వహించిన తన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రసంగం ప్రారంభంలోనే జెన్ జీ (+వల్గ) యువతను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ 'వణక్కమ్ జెన్ జీ' అని పలకరించడం అందరి దృష్టినీ ఆకర్షించింది. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న నా తమిళ బంధువులకు, జెన్ జీ మిత్రులకు నా వణక్కమ్' అని విజయ్ పేర్కొన్నారు. ఈ వేడుకలో విజయ్ తల్లిదండ్రులు ఎస్.ఎ. చంద్రశేఖర్, శోభలతో పాటు నటి త్రిష మొదటి వరుసలో ఆసీనులయ్యారు.

## అలా ఉండుంటే.. పీవోకే ప్రజలు జమ్మూకశ్మీర్‌లో విలీనం కోరుకునేవారు: ఒమర్ అబ్దుల్లా

ఇంటర్నెట్ డెస్క్:

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ పరిస్థితులపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా, రాష్ట్ర హోదాను 2019లో రద్దు చేయకపోయి ఉంటే.. ఇప్పుడు పీవోకే ప్రజలు జమ్మూకశ్మీర్‌లో తిరిగి విలీనం కావాలని కోరుతూ ఉద్యమించేవారని ఆయన అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఒమర్ అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేశారు..పీవోకేలో ప్రజాస్వామ్య హక్కుల కోసం ఆందోళన చేస్తున్న ప్రజలపై జరుగుతున్న పరిణామాలు తనను బాధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అక్కడ పలువురు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు గాయపడి జైలుకు వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. 1947లో పాకిస్థాన్ నుంచి వచ్చిన ఆక్రమణదారులను ఎదుర్కొన్న కశ్మీరీ ప్రజలను ఒమర్ అబ్దుల్లా గుర్తుచేసుకున్నారు. తన తాత, జమ్మూకశ్మీర్ తొలి ప్రధానమంత్రి షేక్ మహ్మద్ అబ్దుల్లా నేతృత్వంలోని కశ్మీరీలు ఆక్రమణదారులను ఎదుర్కొన్నారని చెప్పారు. భారత సైన్యం కశ్మీర్‌కు చేరుకోవడానికి ముందే స్థానిక ప్రజలు తమ ప్రాంతాన్ని రక్షించేందుకు పోరాడారని ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. 2019లో జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదా, ప్రత్యేక హోదాను రద్దు చేయకపోయి ఉంటే.. ఈ రోజు పీవోకే ప్రజలు జమ్మూకశ్మీర్‌లో తిరిగి విలీనం కావాలని కోరుతూ ఉద్యమించేవారని అన్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో పీవోకేకు సంబంధించిన స్థానాలను ఖాళీగా



ఉంచామని, ఏదో ఒక రోజు అవి భర్తీ అవుతాయని ఆశిస్తున్నామని తెలిపారు

## అరుణాచల్‌ప్రదేశ్‌లో వరద బీభత్సం.. నలుగురి మృతి, ఆర్మీ సిబ్బంది గల్లంతు.

ఇంటర్నెట్ డెస్క్:

అరుణాచల్‌ప్రదేశ్‌లో భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఎగువ సుబన్‌సిరి, దిబాంగ్ వ్యాలీ జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.ఎగువ సుబన్‌సిరి జిల్లాలో భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో నలుగురు మృతి చెందారు. ఘటన జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు మొదలయ్యాయి. భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు సహాయక బృందాలకు సవాలుగా మారాయి. ఇక, దిబాంగ్ వ్యాలీ జిల్లాలో ఆకస్మిక వరదలు సంభవించడంతో ఐదుగురు ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు సమాచారం. వారిని గుర్తించేందుకు సైన్యం, స్థానిక యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టాయి,.వరద ప్రవాహం తీవ్రంగా ఉండటంతో పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంగా నదులు, వాగుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. గల్లంతైన సైనికుల కోసం గాలింపు కొనసాగుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## నెలాఖరులోగా మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం,

రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈరోజు(శనివారం) అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. మీ భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యథావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

**సంపాదకీయం...**

# భూపంపిణీకి ఎగనామం

**భారతదేశం గ్రామీణ ఆధారిత దేశం. నూటికి 65 శాతంపైగా ప్రజలు గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారు. వ్యవసాయం గ్రామీణ ప్రజల జీవనాధారం. భూమి కలిగి ఉండటం రైతు కుటుంబానికి సామాజిక హోదాను కల్పిస్తుంది. దేశ పాలకులు 79వ 'స్వాతంత్ర్యం' దినోత్సవం జరపబోతున్నారు. అధికార మార్పిడి జరిగి 79 సంవత్సరాల పూర్తి అవుతున్నా గ్రామీణ ప్రాంతంలో సాగు భూమి లేని నిరుపేదలు అత్యధికంగా ఉన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తర్వాత 70వ దశకంలో ప్రజల ముఖ్యంగా గిరిజన ప్రజల భూపోరాటం ఫలితంగా మరోసారి భూమి సమస్య ప్రధాన ఏ జండాగా ముందుకు వచ్చింది. రాష్ట్రాల వారీగా భూ సంస్కరణల చట్టాలు వచ్చాయి. 1972లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో జాతీయ స్థాయిలో ఒకే సీలింగ్ విధానాన్ని రూపొందించారు. ఈ సీలింగ్ ద్వారా 67 లక్షల ఎకరాల మిగులు తేలింది. ప్రభుత్వ విధానాలు, పాలసీలపై పరిశోధన, శిక్షణ నిమిత్తం ఏర్పడిన లాల్ బహుదూర్ శాస్త్రి జాతీయ అకాడమీ ఆఫ్ ఎడ్మనిస్ట్రేషన్ అంచనా ప్రకారం సీలింగ్‌లో పోగా మిగులు భూమి 5 కోట్ల, 20 లక్షల ఎకరాలు ఉంటాయని అంచనా వేసింది. మిగులు భూమిగా ప్రకటించిన 67 లక్షల ఎకరాల్లో 20 లక్షల, 30 వేల ఎకరాలు స్వాధీనం చేసుకుని అందులో 10 లక్షల 90 వేల ఎకరాలను 50 లక్షల కుటుంబాలకు పంపిణీ చేసినట్లు జాతీయ భూ సంస్కరణల కౌన్సిల్ 2008లో ప్రకటించింది. దీన్ని గమనిస్తే మిగులుగా ప్రకటించిన భూమిలో 11 లక్షల ఎకరాల లోపు మాత్రమే దేశం లోని పేదలకు పంపిణీ చేయబడింది. దేశంలో 15 కోట్ల, 50 లక్షల ఎకరాల సాగు భూములు ఉంటే, 67 లక్షలు మాత్రమే మిగులు భూమిగా ప్రకటించటం భూసంస్కరణలు ఎంత బూటకంగా మారింది అర్థమవుతుంది.**

భూస్వాములు, ధనిక రైతులు బినామీల పేరుతో, కోర్టుల కేసుల ద్వారా తమ భూములు సీలింగ్‌లోకి రాకుండా కాపాడుకున్నారు. మిగులు భూమిలో 1.25% మాత్రమే దళితులకు, పేదలకు పంపిణీ చేయబడింది. పంపిణీ చేయబడి భూముల్లో అత్యధికం అంతకు ముందే పేదలు సాగు చేసుకుంటున్న భూములే ఉన్నాయి. శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటం ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1972లో భూ సంస్కరణల చట్టం చేయబడి 1973లో అమల్లోకి వచ్చింది. భూ సంస్కరణల చట్ట ప్రకారం మొదట 18 లక్షల ఎకరాలను మిగులు భూమిగా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దానికి సవరణలతో కుదిస్తూ చివరికి 7.9 లక్షల ఎకరాల మిగులు భూమి ప్రకటించి అందులో 6.47 లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకుని, 5.82 లక్షల ఎకరాలను లక్షా, 79 వేల మందికి పంపిణీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని భూస్వాములు, ధనిక రైతులు సీలింగ్‌లోకి రాకుండా తమ భూములు కాపాడుకున్నారు. భూసంస్కరణల చట్టాలవల్ల భూసంబందాల్లో మౌలికమైన మార్పులు జరగలేదు. కొద్ది మంది వద్దే భూమి కేంద్రీకరించబడి ఉంది. 2020 జాతీయ శాంపిల్ సర్వే ప్రకారం 84%గా ఉన్న చిన్న, సన్నకారు రైతులు హెక్టార్ కన్నా తక్కువ భూమి కలిగి ఉన్నారు. వీరి వద్ద ఉన్న భూమి మొత్తం భూమిలో 47.3%గా ఉంది. 13.8%గాఉన్న ధనిక రైతాంగం పంట భూమిలో 47% పైగా కలిగి ఉన్నారు. కేవలం 4.9% ఉన్న భూస్వాముల వద్ద 32% సాగుభూమి ఉంది. రాష్ట్రాల వారీగా కూడా భూ కేంద్రీకరణలో వ్యత్యాసాలు ఉన్నాయి. పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో 10%గా భూస్వాముల వద్ద 80 శాతం భూమి ఉంది. తెలంగాణ, రాజస్థాన్, కర్ణాటక, రాష్ట్రాల్లో 55% భూమి 10% గా ఉన్న భూస్వాముల వద్ద ఉంది. భారతదేశంలో ఒక పెద్ద భూ కామందు ఒక సన్నకారు రైతు కన్నా 45 రెట్లు భూమి కలిగి ఉన్నారు. దేశంలో ఇప్పటికి 20 ఎకరాల పైబడి భూమి కలిగిన 93 వేల ధనిక కుటుంబాల వద్ద 4 కోట్ల, 40 లక్షల ఎకరాల భూమి ఉంది. 10 నుండి 12 ఎకరాల సీలింగ్ విధించి భూ సంస్కరణలు అమలు జరిపితే లక్షల కొద్ది భూములు పేదలకు పంపిణీ చేయవచ్చు. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 24 లక్షల ఎకరాల భూములు పేదలకు పంచవచ్చు. భూ కామందుల వద్దే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థల వద్ద, మత సంస్థల వద్ద లక్షలాది ఎకరాల భూమి ఉంది. 2021 నాటికి భారతదేశం లోని 51 కేంద్ర మంత్రిత్వ శాఖలు, 1160 ప్రభుత్వ రంగ సంస్థలు 15,531 చదరపు కిలోమీటర్ల భూమిపై యాజమాన్యం కలిగి ఉన్నాయి. డైరెక్టరేట్ డిఫెన్స్ ఎస్టేట్ ప్రకారం రక్షణ శాఖ 17.99 లక్షల ఎకరాల భూమి కలిగి ఉంది. దేశంలో అతిపెద్ద భూ యజమానులలో ఒకటిగా ఉంది. భారత రైల్వేలు 2022 నాటికి 4.86 లక్షల హెక్టార్ల భూమి కలిగి ఉంది. భారతదేశంలో అతిపెద్ద ప్రభుత్వేతర భూస్వాముల్లో కాథలిక్ చర్చ్ 17.29 కోట్ల ఎకరాల భూమి కలిగి ఉంది. వక్ఫ్ సంస్థలు 60 లక్షల ఎకరాలతో దేశంలో మూడవ అతిపెద్ద భూస్వామిగా ఉంది. ఇంకా గోద్రేజ్ పాపర్టీస్, డిఎల్ఎఫ్, ఎల్ అండ్ టి రియాల్టీ, ఇండియా బుక్స్ రియల్ ఎస్టేట్ సంస్థలు వేల ఎకరాల భూములు కలిగి ఉన్నాయి. ఇవే కాకుండా అనేక రాష్ట్రాల్లో వేలాది ఎకరాల ఆలయ భూములు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 91,827 ఎకరాలు, తమిళనాడు రాష్ట్రంలో 4.78 లక్షల ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ లో 4లక్షల ఎకరాల హిందూ ధర్మాదాయ భూములు, కర్ణాటకలో ముజ్లాయి దేవాలయాల పేరుతో 15,414.17 ఎకరాలు, ఒడిశాలో 13 దేవాలయాలు 12,776 ఎకరాలు, గుజరాత్ లోని సోమనాథ్ ఆలయానికి 1,700 ఎకరాలు భూములు ఉన్నాయి. ఈ వాస్తవాన్ని గ్రహిస్తే భూకేంద్రీకరణ ఎంతగా ఉంది, భూ కేంద్రీకరణను బద్దలుకొట్టాల్సిన ఆవశ్యకత అర్థమవుతుంది. దేశంలో భూసంస్కరణలు అమలు జరిపారని, భూస్వామ్య విధానం లేదని, దాని అవశేషాలు మాత్రమే ఉన్నాయని, పంచటానికి భూములు లేవని కొందరు చేస్తున్న వాదనలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. కొద్ది మంది వద్దే భూ కేంద్రీకరణ ఉండటం, ప్రభుత్వ రంగ సంస్థల వద్ద లక్షలాది ఎకరాలు ఉండటం, మత సంస్థల ఆధీనంలో అపారంగా భూములు ఉండటం వీరికి కన్పించటం లేదు. కొత్తగా భూ పరిమితిని సవరించి, మిగులు భూములను స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరం మేరకే భూ కేటాయింపు చేసి, మత సంస్థల వద్ద ఉన్న భూములను స్వాధీనం చేసుకుని భూ పంపిణీ చేయగలిగినప్పుడే పేదలకు భూమి లభిస్తుంది.



# కృష్ణా డెల్టా అన్నదాతల ఆగ్రహం

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరులో రాస్తారోకో**

**సాగునీరు విడుదల చేయకపోవడంపై వరి నారుతో రైతులు నిరసన**

**భూములు బీళ్ళు - కృష్ణా డెల్టా రైతులకు కన్నీళ్లు..**



**ఏలూరు**

కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయకపోవడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ లో శుక్రవారం సాగునీటి కోసం రాస్తారోకో చేపట్టారు. ముందుగా వరి నారుతో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు అందించాలని, పంటల సాగుకు అవకాశం కల్పించాలని, రైతాంగాన్ని ఆదుకోవాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలో ఏలూరు, పెదపాడు, దెందులూరు మండలాల్లోని 58వేల ఎకరాల కృష్ణా డెల్టా ఆయకట్టుకు గోదావరి జలాలు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం,ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత 20 రోజులుగా రైతులు రోడ్లెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఎకరాకు రూ.10 వేలు నుండి రూ.15 వరకు అప్పులు చేసి వరి నారుమళ్ళు, కొన్ని చోట్ల నాట్లు వేసారని చెప్పారు. అత్యధిక మంది సాగుదారులు కౌలు రైతులు, పేద రైతులేనన్నారు. కృష్ణా డెల్టాకు సాగునీరు ఇవ్వకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో గోదావరి నీళ్లను తేలప్రోలు వరకు కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లను అందించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. పట్టిసీమ నీళ్లను కృష్ణా డెల్టాకు ఇస్తున్నామని ముఖ్యమంత్రి సైతం ప్రకటిస్తున్నారని,కె.ఈ కెనాల్ కు నీరు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు.పోణంగి పుంత కాలువ ద్వారా ఏలూరు మండలం పరిధిలోని 10 వేల ఎకరాల కృష్ణా ఆయకట్టుకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గోదావరి కాలువపై ఏలూరు తూర్పు లాకులు వద్ద మోటార్లు పెట్టి నీరు తోడి సాగునీరు అందించాలని కోరారు. రైతులు, కౌలు రైతులు వేసిన వరి నారుమళ్ళు, నాట్లు వేసిన చేలను కాపాడాలని, వరి సాగుకు అవకాశం కల్పించాలన్నారు. గోదావరి, కృష్ణా ప్రధాన కాలువల్లో నీరు పారుదల లేకపోవడం యుద్ధ ప్రాతిపదికన కాలువలు బాగు చేసే పనులు చేయించాలన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని కోరారు. సాగునీరు ఇచ్చేవరకు రైతుల పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కృష్ణా డెల్టా రైతులకు సీపీఎం మద్దతు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. లింగరాజు, నగర కార్యదర్శి పి.రవికుమార్ మాట్లాడుతూ సాగునీటి కోసం కృష్ణా డెల్టా రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు తక్షణం స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. రాస్తారోకో అనంతరం జిల్లా కలెక్టరేట్ వద్ద ఉన్న ఇరిగేషన్ ఎస్.ఈ కార్యాలయంలో ఉప పరివేక్షక ఇంజనీర్ పి. ధనుంజయులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డెల్టా రైతులు వాడవల్లి రామారావు, పైడిపాటి భాస్కరరావు, తలారి జయరాజు, చిన్ని పోతురాజు, మారుమూడి సువర్ణ రాజు, పుట్టి దుర్గాప్రసాద్, కొమ్మన సాంబశివరావు, కోన శ్రీనివాసరావు, బి.రాంబాబు,ఎం. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖు ఆధునిక హంగులు

**అమరావతి,**

రాష్ట్ర అగ్నిమాపకశాఖలోకి మరికొన్ని ఆధునిక వాహనాలు రానున్నాయి. తాజాగా 58 ఆధునిక ఫైర్ ఫైటిగ్ వాహనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. 25 అధునాతన వాహనాలు.. 20 వాటర్ బౌజర్లు.. 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటిగ్ వాహనాలను లాంచ్ చేశారు. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా 25 అధునాతన ఫైర్ ఫైటిగ్ వాహనాలను అగ్నిమాపక శాఖ సమకూర్చుకుంది. భారీ అగ్నిప్రమాదాల్లో మంటలను అదుపు చేయడానికి అవసరమయ్యే నిరంతర నీటి సరఫరాకు 20 వాటర్ బౌజర్లు కొనుగోలు చేసింది. ఇరుకైన, రద్దీ ప్రాంతాల్లోకి వేగంగా చేరుకునేలా 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటిగ్ వాహనాలు పనిచేస్తాయి. తొలి దశలో ఇప్పటికే రూ.33 కోట్లతో 65 ఫైర్ ఫైటిగ్ వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. వాహనాల ప్రత్యేకతలను అధికారులు సీఎంకు వివరించారు. కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకట రమణ, అధికారులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్తలుగా డ్వాక్రా మహిళలు

**అమరావతి,**

డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గ్రామాల్లో ఆహార శుద్ధి పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్(పీఎంఎఫ్ఎంఈ) పథకాన్ని స్త్రీనిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్‌తో అనుసంధానిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకంలో అర్హత కలిగిన డ్వాక్రా మహిళలు రూ.3లక్షల వరకు యూనిట్ వ్యయంతో ఆహార శుద్ధి యూనిట్లను స్త్రీనిధి రుణం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ పథకంలో మహిళలు పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్, చిరుధాన్యాలు, పప్పులు, మసాలాలు, పచ్చళ్లు, పిండి పదార్థాలు, స్నాక్స్ వంటి ఆహార ఉత్పత్తుల తయారీ యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ప్రతి జిల్లాలోని జిల్లా సమాఖ్యలను డిస్ట్రిక్ట్ రిసోర్స్ ఆర్గనైజేషన్స్‌గా పరిగణించి వారి ద్వారా ఆసక్తి, సామర్థ్యం ఉన్న డ్వాక్రా మహిళలను గుర్తించడం జరుగుతుందన్నారు. మహిళలకు కేవలం రుణం ఇవ్వడమే కాకుండా.. వారి వ్యాపారం విజయవంతం అయ్యే వరకు ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందన్నారు.

## తుంగభద్రకు పెరిగిన జలప్రవాహం

**అనంతపురం**

తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వ 87.45 టీఎంసీలకు చేరింది. జలాశయం నీటిమట్టం 1,628.20 అడుగులకు చేరింది. గత 24 గంటల్లో సగటున 26,834 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం 23,290 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. జలాశయం నుంచి వివిధ కాలువలకు 2,226 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తుంగభద్ర జలాశయం నూతన క్రస్ట్ గేట్లు మూడు రంగులతో ఆకట్టుకున్నాయి. స్వాతంత్య దినోత్సవం రెండు రోజులు ఉండగానే జలాశయం బోర్డు అధికారులు క్రస్ట్‌గేట్లు రంగులు విద్యుత్ కాంతులతో పర్యాటకులను ఆకట్టుకునేలా మార్చారు. ఈ ఏడాది జలాశయంలోకి ప్రస్తుతం భారీగా నీరు చేరుతున్నాయి. 15వ తేదీన జలాశయాన్ని తిలకించడానికి పర్యాటకులు భారీగా తరలిరానుండటంతో ఈపాటికే జలాశయం వచ్చేవారికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామని బోర్డు అధికారులు తెలిపారు.

## పెడదోవ పట్టిన కన్నకొడుకులు తట్టుకోలేక మాతృమూర్తి ఆత్మహత్య

**రంగారెడ్డి,**

నగరంలోని కూకట్‌పల్లిలో విషాద ఘటన చోటు చేసుకుంది. కన్న కొడుకులిద్దరూ పెడదోవ పట్టడంతో ఆ తల్లి తీవ్ర మానసిక వేదనకు గురై బలవన్మరణానికి పాల్పడ్డారు. ఒక కొడుకు తండ్రిని చంపి జైలులో ఉండగా, మరో కొడుకు గంజాయికి బానిసయ్యాడు. ఇలా చేతికి అందివచ్చిన కొడుకులిద్దరూ పెడదోవ పట్టడంతో తట్టుకోలేక పోయిన తల్లి ఆత్మహత్య చేసుకుంది. రంగారెడ్డి జిల్లా జన్వాడకు చెందిన తిరుపతి రవీందర్ భార్య సుధ. కేపీహెచ్‌బీ సర్దార్ పటేల్ నగర్‌లోని ఓ ప్రైవేటు హాస్టల్‌లో హౌస్ కీపింగ్‌లో పనిచేస్తున్న సుధ.. అక్కడే ఓ గదిలో నివాసం ఉంటోంది. ఈమెకు ఇద్దరు కొడుకులు.

## అసెంబ్లీకి రాకుండా సమస్యలపై ఎలా మాట్లాడుతారు?

**ఎపిపిఎస్సీ వ్యవహారంపై ఎందుకు నోరు మెదపడం లేదు**

**వైసిపికి విజయవాడ ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నలు**

**విజయవాడ,**

అసెంబ్లీకి హాజరుకాని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సమస్యలపై ఎలా మాట్లాడతారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నించారు. అసెంబ్లీకి రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం ప్రతిపక్ష నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలోనే జగన్ అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారని విమర్శించారు. విజయవాడ ఆటోనగర్‌లో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది. జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్‌రావు, శ్రీరామ్ తాతయ్య, తంగిరాల సౌమ్యతో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వంటి మహానుభావుడి పేరుతో ఏర్పడిన జిల్లాలో టీడీపీ జిల్లా కార్యాలయానికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధతో పాటు పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. మరో ఏడు, ఎనిమిది నెలల్లో కార్యాలయాన్ని పూర్తిచేసి కార్యకర్తలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో తెలుగుదేశం పార్టీకి సొంత కార్యాలయం ఉండాలన్నది పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశయమని చిన్ని తెలిపారు. పార్టీ కార్యాలయాలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, నాయకులు ప్రతిరోజూ కార్యకర్తలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలన్నదే వారి ఉద్దేశమన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతున్నాయని చెప్పారు. ఏపీపీఎస్సీలో అక్రమాలు జరిగాయన్న అంశంపై ప్రభుత్వం విచారణ జరిపి వివరాలను వెలుగులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో అసెంబ్లీలో దీనిపై చర్చ జరగాల్సి ఉందని ఎంపీ చిన్ని అన్నారు. ఇప్పటికే కమిషన్ నివేదిక కూడా అందిందని పేర్కొన్నారు. ఈ అంశంపై చర్చను పక్కదారి పట్టించేందుకు డీఎస్సీ వ్యవహారాన్ని తెరపైకి తీసుకొచ్చారని ఆరోపించారు. డీఎస్సీ అంశాన్ని ముందుకు తీసుకొచ్చినా ఏపీపీఎస్సీపై చర్చ నుంచి తప్పించుకోలేరని అన్నారు. నారా లోకేష్, పవన్‌కల్యాణ్ కూడా ఏపీపీఎస్సీ వ్యవహారంలో వాస్తవాలను నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారని తెలిపారు. అసెంబ్లీలో ఈ అంశంపై సమగ్ర చర్చ జరగాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమకు డీఎస్సీ ద్వారా జరిగిన న్యాయంపై స్వచ్ఛందంగా ఉద్యమాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు. కర్నూలులో జరిగిన కార్యక్రమాలను ప్రస్తావిస్తూ.. విజయవాడలోనూ ఉపాధ్యాయులు సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారని విజయవాడ ఎంపీ చిన్ని తెలిపారు. ఉపాధ్యాయుల ఉద్యమాలను చూసైనా జగన్ తన వైఖరిని మార్చుకోవాలని సూచించారు. గతంలో అసెంబ్లీకి సక్రమంగా హాజరు కాలేదని, ఇప్పుడు కూడా శాసనసభకు దూరంగా ఉంటున్నారని చిన్ని విమర్శించారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించకుండా బయట రాజకీయ విమర్శలు చేయడం వల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రతిపక్షంగా ప్రజల తరఫున సభలో ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ వ్యవహారంపై చర్చ జరగకుండా డీఎస్సీ అంశంతో దృష్టి మళ్లించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే గమనిస్తారని చిన్ని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా టీడీపీ నూతన కార్యాలయం నిర్మాణం పూర్తయిన తర్వాత జిల్లా పార్టీ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా, కార్యకర్తలకు అందుబాటులో ఉండే వేదికగా పనిచేస్తుందని తెలిపారు.

## విద్యుత్ దీపాల అలంకరణతో నగరంకు మరింత శోభ

**అమరావతి,**

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ, సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ప్రతిబింబించేలా సచివాలయంలోని ఐదు భవనాలను ప్రత్యేక విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు. అసెంబ్లీ భవనాన్ని సైతం వివిధ రకాల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించడంతో భవన సముదాయం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గొలుపుతోంది. అసెంబ్లీ, సచివాలయ ప్రాంగణాల్లోని రహదారులకు ఇరువైపులా, సెంట్రల్ పార్కులో వివిధ రంగులతో కూడిన ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో చౌటుప్పల ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు











**చౌటుప్పల్ ఆగస్టు 15 (న్యూస్ వార్)**

80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు, కార్యాలయాల్లో, అధికారులు, సహకార సంఘాల్లో అధ్యక్షులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.



## ఆనందోత్సాహాలతో స్వతంత్ర దినోత్సవ వేడుకలు







**చండూరు ఆగస్టు 15 (న్యూస్ వార్)**



స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పట్టణంలోని విద్యాసంస్థల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కోడి శ్రీనివాసులు జెండా ఆవిష్కరించగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో యాదగిరి, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శివకుమార్, జడ్.పి.హెచ్.ఎస్ లో ప్రధానోపాధ్యాయులు కోటీశ్వర్ రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రెస్ క్లబ్ లో బొమ్మరబోయిన వెంకన్న, భాజపా పట్టణ అధ్యక్షుడు భూతరాజు శ్రీహరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐయితరాజు మల్లేష్, పుల్లెంల సబ్ స్టేషన్ లో దోటి శ్రీనివాసులు జాతీయ జెండాలు ఎగురవేసి ఉత్సాహంగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఉత్తమ లైన్ మెన్ గా ఎండి షరీఫ్ పాషా



**నల్గొండ ఆగస్టు 15 (న్యూస్ వార్)**

80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ఇచ్చే అవార్డుల్లో చండూర్ సబ్ స్టేషన్ కు చెందిన ఎండి షరీఫ్ పాషా కు ఉత్తమ లైన్ మెన్ గా ప్రభుత్వ గుర్తింపు లభించింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కలెక్టర్ సమక్షంలో షరీఫ్ పాషా కు ఉత్తమ లైన్ మెన్ అవార్డు ప్రధానం చేశారు.

## లింగస్వామి ప్రతిభకు పురస్కారం



**చండూర్ ఆగస్టు 15 (న్యూస్ వార్)**

చండూరు మండల తహసిల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పోగుల లింగస్వామికి భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్డీవో శ్రీదేవి అవార్డును, ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ దశరథ పదో వార్డ్ కౌన్సిలర్ కటకం రమేష్ పాల్గొని లింగస్వామికి తమ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఉత్తమ ఉద్యోగిగా చుండూరు ఆర్డీవో

**నల్లగొండ ఆగస్టు 15 (న్యూస్ వార్)**

జిల్లావ్యాప్తంగా అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను వివిధ శాఖల్లోని ఉద్యోగులకు ప్రభుత్వం చే లభించే పురస్కారానికి చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి ఎంపిక చేయబడ్డారు ఆమె జిల్లా కేంద్రంలో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగిగా జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు



## జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు

**- జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్**



**నల్లగొండ ఆగస్టు 15 (న్యూస్ వార్)**

80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ నలగొండ కార్యాలయములో జిల్లా అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చందా రామ్మూర్తి, 48 వ వార్డు కార్పొరేటర్ యామ కవితా దయాకర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మిశెట్టి శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శి నాళ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నరసింహ్మా, బెస్ట్ సేవా సొసైటీ అధ్యక్షులు బుక్కా ఈశ్వరయ్య, రాష్ట్ర రాజకీయ కమిటీ కార్యదర్శి నల్లగొండ శ్రీనివాస్, నల్లగొండ ఆర్యవైశ్య సీనియర్ నాయకులు బుక్కా వెంకయ్య, మండల అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్, గుర్రపూడ్ మండల అధ్యక్షులు తేలుకుంట్ల చాణక్య, కర్నాటి నగేష్, జానయ్య, తల్లం గిరికుమార్, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,